స్వచ్ఛతాహీసేవ ప్రతి ఒక్కరి బాధ్యత

చిలుకానగర్‌లో స్వచ్ఛతాహీసేవపై ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్,విద్యార్థులు

రామంతాపూర్,ఫిబ్రవరి 22: స్వచ్ఛతాహీసేవ ప్రతిఒక్కరి బాధ్యత అని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో తార్నాక సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లిష్ ఫారిన్ లాంగ్వేజ్ విద్యార్థులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజునాయక్, ఏఎంహెచ్ఓ రంజిత్, వైస్ చాన్సలర్ హరిబండి లక్ష్మి, ఈ బీఆర్ఎస్ నాయకులు వీబీ నర్సింహ, బి.లక్ష్మణ్,శ్యామ్,సంతోష్, శానిటేషన్ జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల సమస్యలపై అవగాహన

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సమస్యలను పరిష్కరిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 22 : ఇంటి పన్నుల సమస్యలను పరిష్కరిస్తామని ఏఎంసీ నర్సింహారెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇండ్ల యజమానులకు ఇంటి పన్నులు సమస్యలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం ఇంటి సమస్యలను సమస్యలను పరిష్కరించడానికి అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. మార్చి 2, 9 ,16 ,23,30 తేదీలలో ప్రతి శనివారం అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలను పరిష్కరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

ఉప్పల్: నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే మొదటి విద్యా ప్రయాణం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులు పలు ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, అనూష , కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుమామీనన్, తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు పట్టా సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రతినిధులు

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, ఫిబ్రవరి 22: ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న తాగునీటి పైప్ లైన్ నిర్మాణం, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివిజన్ నాయకులతో కలిసి జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గప రిధిలోని పలు డివిజన్‌లలో డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనల నివేదికను తయారు చేశామని ఆయన తెలిపారు. డివిజన్‌లలో తాగునీటి సమస్యలను పరిష్కరిందుకు కృషి చేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని తాగునీటి పైపులైన్ నిర్మాణం, డ్రైనేజీ సమస్యలపై జలమండలి ఎండీని కలిశామని, త్వరలోనిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్,నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

రామంతపూర్: ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో శనివారం ఉప్పల్ మండలానికి చెందిన 116 మం ది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను

సమస్యలు పరిష్కరించాలని జలమండలి ఎండీకి ఎమ్మెల్యే 'బండారి' వినతి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా కల్యాణలక్ష్మి షాదీముబారక్ లబ్ధిదారులకు లక్షా116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వలేదని, త్వరగా ఇవ్వాలని ఆయ న ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీశ్, రామం తాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంక ట్ రావు,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది , బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం

శామీర్‌పేట, ఫిబ్రవరి 22:మండల పరిధిలోని బొమ్మరాశిపేట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల రావాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి శనివారం నాయకులు ఆహ్వానం పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ధర్మకర్తలు శ్రీనివాస్ రామ రాజు, శ్రీహర్ష రామరాజు పాల్గొన్నారు.

కీసరలో క్రీడోత్సవాలకు సర్వం సిద్ధం

కీసర, ఫిబ్రవరి 22: కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే గ్రామీణ క్రీడోత్సవాలకు సంబంధించి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో క్రీడల పోటీల కోర్టులను సిద్ధం చేశామని జిల్లా క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య తెలిపారు. శనివారం కీసరగుట్టలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో క్రీడోత్సవాలకు సంబంధించి క్రీడా కోర్టులను డీఎస్ఓ గోపాలర్‌రావు, స్పోర్ట్స్ కమిటీ మెంబర్స్ జి. రమేశ్‌రెడ్డి, పీడీలు ప్రభాకర్, సత్తిరెడ్డి, వినోద్, ఆనంద్, శివరాం, తిరుమలరెడ్డి, శ్రీరాములు, శ్రీధర్‌లు కలిసి పరిశీలించారు.ఈ సం దర్భంగా జిల్లా క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ 10గంటలకు మండల విద్యా వనరుల కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలనిఆర్గనైజింగ్ సెక్రటరీకిష్టయ్యతెలిపారు.

కీసరగుట్టలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో క్రీడా కోర్టుల పరిశీలిస్తున్న జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, పీఈటీలు, పీడీలు

ఆర్‌యూబీ,ఆర్వోబీ నిర్మాణ పనులు ప్రారంభించాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి, ఫిబ్రవరి 22: ఆర్‌యూబీ,ఆర్‌వోబీ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే మర్రి రా జశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో శనివారం బల్దియా అధికారులతో ఆర్వోబీ, ఆర్‌యూబీ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతమ్‌నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద త్వరలోనే నిర్మించనున్న ఆర్‌యూబీ నిర్మాణ పనులు, ఆర్‌కేపురం వద్ద ఆర్వోబీ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. మౌలాలి గుట్టపై నిర్మిస్తున్న ర్యాంప్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అన్నారు. ఈ పనులకుగాను రూ. 245 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ లు రోహిణి, రేణుకా, డీఈ. సుదర్శన్, ఏఈ ప్రశాంత్, నాయకులు అంజయ్య, రాము యాదవ్, అమీద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్ గౌడ్, వంశీ ముదిరాజ్, భాగ్యనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ పరిరక్షణకు పూర్వ విద్యార్థులు కదిలి రావాలి



సీఎంకు ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22: గురుకుల్ విద్యాలయ పరిరక్షణకు పూర్వ విద్యార్థులు కదిలి రావాలని గురుకుల్ పూర్వవిద్యార్థి కంది ప్రేమ్‌కుమార్ కోరారు. ఘట్ కేసర్ పట్టణంలో శిథిలావస్థలోకి చేరుకున్న గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం కల్పించాలని కోరుతూ అబ్బుసాని యాదగిరి యాదవ్ చేపట్టిన ఉత్తరాల ఉద్యమం 23వ రోజుకు చేరుకుంది. పూర్వ విద్యార్థి సాల్వేరు రాజేశ్‌కుమార్ ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి పరచడంలో తమ వంతు మద్దతు ప్రకటించాలని కోరుతూ ఉత్తరాలను పోస్ట్ చేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శశిధరన్, కొత్తకొండ వెంకటేశ్, ఇమ్ము, అహ్మద్, ప్రసన్న, సార శ్రీనివాస్, అభిలాష్ యాదవ్, శ్రీనివాస్, పద్మారెడ్డి,నర్సింగ్‌పాల్గొన్నారు.

కార్మికుల చేతుల్లోనే ఆర్టీసీ అభివృద్ధి

'పవర్' శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న ఈడీ రాజశేఖర్

బోడుప్పల్, ఫిబ్రవరి 22: ఆర్టీసీ అభివృద్ధి కార్మిక చేతుల్లోనే ఉందని ఆర్టీసీ గ్రేట్ అర్జున్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రాజశేఖర్ అన్నారు. శనివారం బోడుప్పల్ పరిధిలోని చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన పవర్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ తరగతులు ఆవశ్యకత, ప్రమాదాల నివారణకు కార్మికులు తీసుకోవాల్సిన చర్యలు, టీం వర్క్ ప్రాధాన్యతను కార్మికులకు వివరించారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచనల మేరకు వారం రోజులపాటు పవర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు. ఈ మేరకు చెంగిచెర్ల డిపోలో టీ పర్ఫామెన్స్ త్రో ఓనర్స్ విత్ ఎంపతి అండ్ రిసాల్వ్ అనే అంశాలపై జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భీమ్ రెడ్డి, చౌహాన్, చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి మరియు సాయి సుబ్రహ్మణ్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 'ప్రభుత్వ' విద్యార్థుల ఎంపిక

కీసర, ఫిబ్రవరి 22: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం చాలా అభినందనీయమని యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పకళ తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పుట్ట కృష్ణ, కందుల సాయిచరణ్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాలో రాష్ట్రస్థాయికి ఎంపికైన పుట్ట కృష్ణ, కందుల సాయికిరణ్‌లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పకళ, పీఈటీ తిరుమలరెడ్డి వారిని అభినందించారు.

గడ్డివాములు దగ్ధం

ఘట్‌కేసర్,ఫిబ్రవరి 22: గడ్డివాములు దగ్ధమైన ఘటన ఎదులాబాద్ గ్రామంలో శనివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..ఎదులాబాద్ లోని పాత కోట పక్కన అదే గ్రామానికి చెందిన బింగి వెంకటేశ్‌గౌడ్, జెనిగె లింగం యాదవ్‌లకు చెందిన గడ్డి వాముల్లో మధ్యాహ్నం ఒక్క సరిగా దట్టమైన పొగ వ్యాపించి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి, పోలీసులకు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది చేరుకునే లోపే మంటలు ఎగిసి పడి రూ.40 వేల విలువైన గడ్డికట్టలు కాలి బూడిదైనట్లు బాధితుల వాపోయారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కులగణన సర్వేలో లోటుపాట్లు ఉండొద్దు

- మిగిలిపోయిన వారు సర్వేలో పాల్గొనాలి
- నాగారం,దమ్మాయిగూడ, జవహర్‌నగర్‌లో బీసీ కమిషనర్ మెంబర్ బాలలక్ష్మి పర్యటన
- అధికారులకు సూచనలు చేసిన బాలలక్ష్మి

నాగారం మున్సిపాలిటీలో సర్వే వివరాలను తెలుకుంటున్న బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి

మేడ్చల్ కలెక్టరేట్/జవహర్‌నగర్, ఫిబ్రవరి 22: సమగ్ర కులగణన సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని తమ వివరాలను ప్రభుత్వానికి ఇవ్వాలని, అధికారులు కూడా సర్వేను లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి ఆదేశించారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, జవహర్ నగర్ కార్పొరేషన్‌లో జరుగుతున్న కులగణన సర్వేను శనివారం బాలలక్ష్మి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకునేలా సర్వే చేయాలని సూచించారు. ఈనెల 28వరకు నిర్వహించే కులగణన సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుంచి సర్వే వివరాలు తీసుకొన్నారు. కార్యక్రమంలోదమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి,జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝన్సీ, మున్సిపల్ మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, వివిధ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్యుమరేటర్స్,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధికారి జాన్సీరాణి, కమిషనర్ వసంత, మేనేజర్ నగేష్‌బాబు, నాయకులు మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వినయ్‌కుమార్, బీసీ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రసంగిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల్‌రావు

చర్లపల్లి, ఫిబ్రవరి 22: పెట్రో కెమికల్ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర డైరక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల్‌రావు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజినీరింగ్ టెక్నాలాజీ(సీపెట్)లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఆధ్వర్యంలో కెమికల్ అండ్ పెట్రోకెమికల్స్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అంశంపై రెండు రోజుల పాటు ఏడో శిక్షణ కార్యక్రమం నిర్వహించి మేజర్ యాక్సిడెంట్ హజార్డ్(ఎంఏఎచ్)యూనిట్లపై బాల్క్ డ్రగ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ రోజారాణి, సీపెట్ హెడ్ ఆఫీస్ డైరక్టర్ విశాల్‌వర్మతో కలిసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమికల్ పెట్రో కెమికల్స్, మేజర్ పరిశ్రమలలో ప్రమాదాలు తగ్గించేందుకు దేశవ్యాప్తంగా ఐదు సంవత్సరాల్లో 48భద్రత సెమినార్లను నిర్వ హిస్తున్నామని ఆయన తెలిపారు. పేలుడు పదార్థాల నిర్వహణలో ప్రతి ఒక్కరు భద్రత పాటించాలని, ప్రమాదకర వ్యర్థాల నిర్వ హణ, సేకరణ, హ్యాండింగ్, వ్యర్థాల పారవే యడం, ప్రాసెస్ సేఫ్టీ మేనేజ్‌మెంట్, కెమికల్ రియాక్షణ ప్రమాదాలపై అవగాహన కల్గి ఉండాలని వారు సూచించారు. అనంతరం ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపెట్ మేనేజర్ కిరణ్‌కుమార్, విజయ్‌కుమార్, ఐఐసీటీ, హెచ్‌సీయూ, టీజీపీసీబీ, అరబిందో ఫార్మా, హెటెరో గ్రూప్, పలు పరిశ్రమలకు చెందిన యజమానులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఐటీలో వరల్డ్ స్కాట్ డే సంబురాలు

విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేస్తున్న యాజమాన్యం.

మేడ్చల్, ఫిబ్రవరి 22: స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు అంకిత భావం, సేవాభావంతో పనిచేస్తారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జంగారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ఐటీ కళాశాలలో వరల్డ్ స్కాట్ డే సందర్భంగా శనివారం కళాశాల డైరెక్టర్ స్కౌట్స్ జండాను ఎగరవేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి మొదటి లెవెల్ కంప్లీట్ చేసిన ప్రవేశిక సర్టిఫికెట్లను విద్యార్థులకు అదజేసినట్లు తెలిపారు. అనంతరం వరల్డ్ స్కౌట్స్ డే సందర్భంగా కళాశాల స్కౌట్ విద్యార్థులు కండ్లకోయలోని కృష్ణ సదన్ వృద్ధాశ్రమములలో ఉన్న వృద్ధులతో గడిపి వాళ్ళను ఆటలతో అలరించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు సీఎంఆర్ ఐటీ కళాశాల మానేజ్మెంట్‌కు,స్కౌట్ విద్యార్దులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన రావు, డీన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, స్కౌట్ ట్రైనర్ విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

14మందిపై కేసు

శామీర్‌పేట, ఫిబ్రవరి 22: జీనోమ్ వాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లోశనివారం 14 మందిపై కేసు నమోదు చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓపెన్ వెంచర్స్ మద్యం తాగుతున్న 14 మందిని పట్టుకుని కేసులు నమో దు చేశారు. రాజీవ్ రహదారిపై గల రంగీల దాబా, రాయల్ దాబా, క్లాసిక్ దాబాలలో మద్యం అనుమతించినందున ఆ మూడు దాబాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బహింరగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధమని మద్యం తాగిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఈసీఐఎల్ పరిశ్రమ ఆవరణలో చెత్తను తొలగిస్తున్న కార్మికులు

చర్లపల్లి, ఫిబ్రవరి 22: కేంద్ర ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎల్రక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్)సీఎండీ అనురాగ్‌కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్ పరిశ్రమ, డీఏఈ కాలనీలో శనివారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికులకు చెత్త తొలగింపుపై అవగాహన కల్పించి పరిసరాలను శుభ్రం చేసి చెత్త ను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ పరిశ్రమ, డీఏఈ కాలనీని స్వచ్ఛ కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్య లు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కేంద్రీయ విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించి అనంతరం కార్మికులకు పీపీఎఫ్ కిట్లను పంపిణీ చేసి చెత్త తొలగింపుపై ప్రతిజ్ఞన చేశారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు, కార్మికులు,

పశువులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు

ఘట్ కేసర్, ఫిబ్రవరి 22: పశువులను వ్యాన్‌లో తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్‌కు చెందిన దావూద్‌పాష,నరేశ్ భువనగిరి నుంచి నగరంలోని కబేళాకు వ్యాన్‌లో తరలిస్తున్నారు. పోలీసులు యంనంపేట్ చౌరస్తావద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుపడ్డారు. పశువులను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కట్టమైసమ్మ ఆలయ కమిటీఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ సభ్యులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 22: శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మ్యాకల మహేందర్ యాదవ్, వైస్ ఛైర్మన్‌లుగా వల్లపు ఎల్లం, ఇర్రి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా బోయిని రాజు, జనరల్ సెక్రటరిగా బత్తిని రాంచందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులుగా దొంతరబోయిన మహేష్, నీరుడి మధు, వాలసమరి శేఖర్, బట్టు మచేందర్, మాదాసు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ చారి, కుమ్మరి వెంకటేష్, బాలేకర్ సాయి, గజ్జెల్లి శ్రీరాములు, బొసుగుల పరమేశ్, సోగడి చిన్న రమేశ్ ఎన్నిక కాగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

శామీర్‌పేట/ఘట్ కేసర్, ఫిబ్రవరి 22: గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆదివారం జరిగే ప్రవేశపరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేసినట్టు తెలంగాణ సాంఘిక సంక్షేమ లలిత కలల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఈష్రాత్, రాము తెలిపారు. ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ పరీక్షకు మొత్తం 152 మంది విద్యార్థులు హాజరవుతున్నట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్